603

603

Sl No. 1659

Acc No. 15388

Dinapalanamu.

# దీనపాలనము

603
1933
P No 143
Sl No 17

OFFICE OF THE REGISTRAR OF BOOKS
8 - MAY 1933
MADRAS

38/1933

పోలుకొండ పెరుమాళ్లదాసు

17

# దీనపాలనము

అను

హరిజనుల పరిదేవనము

ఇది

దువ్వ గ్రామ కాపురస్థులు

పోలుకొండ పెరుమాళ్ల దాసు విరచితము.

OFFICE OF THE REGISTRAR OF BOOKS
8 - MAY 1933
MADRAS

రాజమహేంద్రవరము

శ్రీ సుజనరంజనీ ముద్రాక్షరశాలలో

పి. శేషగిరిరావుపంతులు గారిచే

ముద్రింపబడియె.

193[illegible]

సర్వస్వామ్యసంకలితము వెల రు 0—౩—0

# త్రొలిపలుకు

అంటరానితనమను పిశాచము నిమ్నజాతుల భావి భాగ్యోదయజన్మస్వాతంత్ర్యనిరోధకమై బహువిధబాధల పాలుచేయుచున్నవిషయము బుద్ధిమంతులు గ్రహించినదే!

అన్నిపక్షంబులవారు తన్నివారణార్థమై విశ్వప్రయత్నము జేయుచున్నను మహాత్ముడు సూచించినట్లు "అంటరానితన మను వేయిశిరములు గల యీక్రూర సర్పము" తల యెత్తుచునే యున్నది — తల యెత్తుచున్న దననేల ? దీనజనసంఘములను సమయానుకూలముగ సర్వదా కబళించుచునే యున్నది.

అనివార్యమై యున్న యీక్రూరసర్పముయొక్క బారినుండి మే ముద్ధరింపబడుటకు దీనావనుండయిన దేవదేవుడే దిక్కుగాని మాకు వేరొండుదిక్కు గనుపించదు.

అగ్రజాతి సోదరులచే మే మనుభవించుచున్న యవమానాదిహృదయశల్యములచే గలిగిన యనుతాపమువల్ల పొంగి పొరలిన దుస్సహదుఃఖమే దైవస్తోత్రరూపమున బ్రవహించినది.

ఈచిన్నపొత్తమును శాంతముగ జదివి యిందలి సత్యమును దెలిసికొందురుగాక యని కోరుచు అగ్రజనులకు సమర్పించుకొనుచున్నాడను.

దీనజనసంఘము నిర్వీర్యమై తేజమును గోల్పోయి యధఃపతితమగుటకు అగ్రజాతిసోదరులే కారకులని మరు

వకుందురుగాక! ఇట్లనుటచే మాసంఘమునందు లోపము లు లేవని గాదు. మాలోపములను సవరించుకొనుటకు నశ్రిద్ధ వహించుటయు లేదు. అయినను మాసంఘమును సంస్కరించి చేయూత నొసగుట యగ్రిజాతుల కర్తవ్య మనిమాత్రిము మనవిచేయుచున్నాడను.

ఈ నాచిలుకపలుకులను దయతో సవరించిన దీన జనబాంధవులును, నిరుద్ధభారతాది బహుళగ్రింధకర్తలును నగు బ్రిహ్మశ్రీ మంగిపూడి వేంకటశర్మగారికి నావినయ పూర్వకప్రిణామములు.

దువ్వ,
1-11-1932.

ఇట్లు విన్నవించువిధేయుడు,
పోలుకొండ పెరుమాళ్ళదాసు.

---

ఈగ్రింధమునకు వలయు ముద్రణాఖర్చుల నన్నుగ్ర హముతో నొసగి తోడుపడిన దీనజనాభిమానులును, భాషా భిమానులునైన వీరిని జగత్పిత రక్షించుగాక.

- శ్రీ దుగ్గిన లక్ష్మీకాంతమ్మగారు- సూర్యారావుపాలెం.
- ,, బూసి శేషాచలంగారు—చించినాడ.
- ,, చిప్పాడ వెంకన్నగారు—ధవళేశ్వరం.
- ,, గెద్దాడి వీరాస్వామిగారు—అయినాపురం.
- ,, బీలా అప్పారావుగారు—అలంపురం.
- ,, పోలుకొండ భద్రియ్యగారు—దువ్వ.

# హెచ్చరిక

---

ఉ. పుట్టినదాది లేవు కులముల్ స్మృతికర్తలు వర్ణభేదముల్
పెట్టిరిసంఘమున్నతికి లేచెడుమార్గము లెంచిఛాందసుల్
పట్టిపలార్చివర్ణములు పాడొనరించుటగాక కొందరిన్
ముట్టగ రాదటంచు తమముందట నిల్వగ రాదటంచు నూ
ర్పట్టుననుండ రాదనుచు వాకొనగూడదటంచు నారికే
కట్టులు చేసినారదియె కావలె నిక్కమటంచు నీప్రజల్
పట్టిరి వారిమార్గమునె పాయనిగొర్రెలమందకాదొకో?
వట్టియమాయకుల్ ప్రజలు పాపముపుణ్యమెరుంగలేరుగా
వట్టివిభేమజంబులివి పాపముమానవమాత్రులన్ వెలిన్
బెట్టుచునేడిపించుటిది బెట్టిదమైనవిభేదమూలమై
రట్టిడెనయ్యొ! యాదవకులంబునకున్ ముసలంబుచందమై
గట్టిగనీయపాయమునుగన్గొనియున్నతజాతులార! చే
పట్టుడునిమ్నజాతులనుబాయనిప్రేమరసంబుదొల్కగా
నిట్టిదిశోచనీయమతిహేయముమానవులెల్లతుల్యులే
అట్టిటులేలమర్త్యులకుహక్కులుసర్వమునన్ సమానమే
బొట్టిడివాయనంబువలెబుణ్యమటంచునహక్కులిచ్చువా
ర్పట్టిమహాప్రసాదమనిభావముపొంగగపొందువారలి
పుట్టినవారిలోదొరుకబోరికపుట్టనుముందునెంచుని
గుట్టునెరింగిసొంతకృషిగోరియొసర్చియునిమ్నజాతులే
దిట్టతనంబుబూని పరతెంచిస్వతంత్రపదంబునందుడీ
లొట్టలువేయుచున్ గుడిసెలోదలపోయుచు నిద్రబోవుడే
బెట్టిదులగ్రవర్ణులనుపేరజరించెదువారు మేము నూ

మట్టిదియెంతమాత్రమని మానసమందనుమానభూతము
ల్పట్టగనీకుడెందునువిపన్నుల చేవుఁగువీడడెన్నడున్.

హితభాషి,

మంగిపూడి వేంకటశర్మ.

---

## విజ్ఞాపన

---

మాకు నపకారములు జేయు లోకులకును
సాక్షి యుభయులకెల్ల నీశ్వరుడటంచు
భావమున నెంచి యాథార్థ్యభావములను
మంచిచెడ్డల వివరించు మాన్యులెదుట
బెట్టదలచితి నేనొక పెద్దకవిని
వేత్తనని పండితుడననే వేడ్క-కొరకు
గాదు విహితులు మన్నింతురిగాక నన్ను.

---

## దీనపాలనము.

---

తే. గీ. శ్రీకరాలోకసంతాన ♦ శ్రితులపోవ
కా యనాథులనాథ యో ♦ ఖలవినాశ
భక్తరక్షణదీక్షాను ♦ రక్త యీశ
ఏడనుంటివో యార్తుల ♦ గోడుమాన్ప
దీనపాలన సల్పుమో ♦ దేవ ! దేవ ! 1

సీ. ఏయమ్మ తాగన్న ♦ యీభారతీయుల
భేదంబులకు మనః ♦ ఖేదమొందు
నేసాధ్వి పూజ్యురా ♦ లై సదా మాయెందు
నిడుమల దలచి క ♦ న్నీరు డించు
నేమాత మాజాతి ♦ యేరీతి గడగాంచు
నంచు నుద్ధరణ నూ ♦ హించుచుండు
నేతల్లి మాదెన ♦ నెంచశక్యముగాని
మందభాగ్యతగని ♦ గుందుచుండు
నట్టిభారతమాత దుః ♦ ఖార్తి నుడిపి
దుష్టశిక్షణ జేసియు ♦ శిష్టరక్ష
ణమ్ము దయచేసి మాదుర్ద ♦ శమ్ము బాపి
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ! 2

సీ. మాన్యులెందరో యాది ♦ మాంధ్రులవృద్ధికై
స్థాపించుచున్నారు ♦ సంఘములను
జ్ఞానులెందరో నిష్ఠ ♦ జాత్యభివృద్ధికై
చాటుచునున్నారు ♦ సర్వసమత
పరమతత్వజ్ఞులీ ♦ పంచమజాతికై

చేయుచున్నా రెల్ల ♦ సాయములను
కరుణాంతరంగులెం ♦ దరో యనాథుల గావ
బరగుచుండిరి భ్రాతృ ♦ భావమునను
అట్టి ధన్యులహృదయంబు ♦ దిట్టపరచి
కరుణతో గాచి వారిక ♦ ఖండజయము
నమరగజేసి సర్వసౌ ♦ ఖ్యముల నొసగి
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ!

సీ. వేదార్థవిజ్ఞాన ♦ వేత్తలై నిమ్నుల 3
జిన్నపుచ్చెడి ద్విజ ♦ శ్రేష్ఠులెల్ల
దేశపాలనమున ♦ దేజరిల్లుచు దీన
జనుల నిందించు రా ♦ జన్యులెల్ల
దగ భువిభాగ్యంపు ♦ ధనదులై బీదల
మాయ జేసెడి వైశ్య ♦ మాన్యులెల్ల
ధనదరిద్రధాన్యముల్ ♦ తగగూర్చు పేదల
దండించుచుందురౌ ♦ దరివరులెల్ల
దుష్టజంతువులట్లను ♦ ద్రోఁచిహిందు
జాతి నిట్టుల వెలిద్రోయ ♦ నీతియయ్యె
గాన మాపాలిదుష్కాల ♦ గతినిడగపి
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ!

సీ. భరతమాతకు ప్రీతి ♦ భాస్యరూపము నిమ్న 4
జాతియుత్తమమన్న ♦ నీతివిడచి
లలిభారతాంబకు ♦ తిలకంబె యాయాది
మాంధ్రసంఘము శ్రేయ ♦ మనుటమఱచి
అమలహిందూ రాజ్య ♦ రమును సిరిమాత్సజ-



సంతతికిదుమలు ♦ సల్పనెంచి
దనరస్వరాజ్యసం ♦ స్థాపనకారకు
లనియెడివిశ్వాస ♦ మడగద్రొక్కి
కట్ట! యస్పృశ్యులనుమిమ ♦ గలుగజేసి
రట్టుబెట్టెడి యీచెడు ♦ గొట్టులకును
బాధపెట్టుట పశువుల ♦ పనియటంచు
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ! 5

సీ. భరతమాతకును దు ♦ ర్భరమైనతలవంపు
వీరభారతికి వి ♦ వేకహాని
హిందూమతమునకు ♦ హేయంపునగుబాటు
ఆర్యసంతతికిన ♦ హ్యాంపుమచ్చ
భ్రాతృభావవ్యాప్తి ♦ బాయుజేసెడి కీడు
అందరికలయిక ♦ కడ్డుగాడ
ప్రేమభావపుతరుల్ ♦ పెకలించు పెనుగాలి
హింసాత్మకంబగు ♦ హీనగుణము
అంటరానితనంబను ♦ మంటలకట
ముటుచున్నవి వినువీధు ♦ లిట్టులుండ
దగదటంచును దయజెప్పి ♦ వగవుమాన్పి
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ! 6

సీ. బ్రాహ్మణవీధంటు ♦ పరగబావులకంటు
నీళ్ళరేవులకంటు ♦ నీటికంటు
చేతికఱలకంటు ♦ రాతిబొమ్మలకంటు
నూలుదారమునకంటు ♦ నూనెకంటు
అంగళ్ళసరకుల ♦ నమ్మునమ్మించినసంటు

కులము జెప్పుటవల్ల ♦ గొప్పయంటు
ఆహారవస్తుల ♦ కధికంబుగానంటు
మాలకులజుడంటు ♦ మాత్రమునను
జన్మమొదలుగ నీయంటు ♦ చచ్చువరకు
వచ్చుచున్నది జూడ కా ♦ ర్చిచ్చువోలె
మండుచున్నది భారత ♦ మండలంబు
దీనపాలన నల్పుమో ♦ దేవ! దేవ!

సీ. దేవస్థలంబంటు ♦ దేవాలయంబంటు
దేవాలయములోని ♦ దేవరంటు
కడగివస్తువుచేతి ♦ కందించుటదియంటు
భవనవేదికలంటు ♦ బట్టలంటు
మడివేళ మావారు ♦ పొడగానబడనంటు
యిరువురమధ్యగా ♦ నరుగనంటు
సంతకూటముల మ ♦ రింతవెలుపలంటు
మాలకులజుడంటు ♦ మాత్రమునను
జన్మమొదలుగ నీయంటు ♦ చచ్చువరకు
క్రూరసర్పంబు వెన్నంటి ♦ తరిమినట్లు
వచ్చుచున్నది వేగ ర ♦ క్షించదలచి
దీనపాలన నల్పుమో ♦ దేవ! దేవ!

సీ. పలువురతో బాటు ♦ గలసి దిరుగుటకంటు 8
కారణంబై యడ్డు ♦ గలుగుచుండె
వాణిజ్యలాభముల్ ♦ నడయునెంచినయంటు
కారణంబై యడ్డు ♦ గలుగుచుండె
సేవకావృత్తుల ♦ జేసి బ్రతుకుటకంటు



కారణంబై యడ్డు ♦ గలుగుచుండె
వృత్తివిద్యలనేర్పు ♦ రిత్తయగుటకంటు
కారణంబై యడ్డు ♦ గలుగుచుండె
సాటివారికి మేము ♦ సహ్యమగుటకంటు
కారణంబై యడ్డు ♦ గలుగుచుండె
నన్ని స్వాతంత్ర్యముల్ ♦ సున్నయగుటకాది
కారణంబైయంటు ♦ గాసిదెచ్చె
నయ్యయో! వెయ్యియునసేల ♦ గొయ్యిముందు
వెనుక నుయ్యట్లు మాయభి ♦ వృద్ధి వృధగ
పాడువడజేయు నీయంటు ♦ బారినుండి
దీనపాలన నల్పుమో ♦ దేవ! దేవ!

సీ. ఇరువురమధ్యగా ♦ నరుగుచుండినతప్పు 9
కెలకుల మాజాతి ♦ నిలువ దప్పు
నడుఁవీధి నిర్భీతి ♦ నడచుటయేతప్పు
స్వేచ్ఛావిహారంబు ♦ జేయుతప్పు
పనిపాట్లశ్రమముచే ♦ ప్రాఁబుమాలినతప్పు
ఎదిరి సత్యముబలుకు ♦ టదియుతప్పు
వారిదురాచార ♦ భంగు లెన్నినదప్పు
యొప్పులేచేయుట ♦ గొప్పతప్పు
లోకమందున లోపముల్ ♦ లేకయున్న?
అన్నితప్పులు మాయందె ♦ యున్నవంచు
హింసపరతురు మేము న ♦ హించుకొట్లు
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 10

సీ. ఉన్నతస్థలమున కే నొడగి కూర్చొనరాదు

బదులుమాటనుజెప్ప ✤ వల్లగాదు
అమలవిద్యలునేర్వ ✤ నభిలషింపగ రాదు
ధౌతవస్త్రంబుల ✤ దాల్చరాదు
పరుషముల్ వలికిన ✤ పంతగించగరాదు
యధికంబుగట్టిన ✤ నడుగరాదు
చేరసారముదరి ✤ జేరియుండగరాదు
శరణార్థులమటన్న ✤ నాకరాదు
మిడిసి పైబడిమోదిన ✤ మెదలరాదు
అరరె! యీవింత మావంత ✤ లరయునట్టి
సర్వభూతాత్మవిహితులు ✤ సహజధర్మ
పరులు గలహించదుధరణి నా ✤ చరణలేదు
దీనపాలన సల్పుమో ✤ దేవ! దేవ! 11

సీ. ఒడలుతాకినచోట ✤ నొదిగి యూరకయుండి
పడవలపై నడు ✤ గిడగనీక
నెలమిసోడాకాఫి ✤ యేకపాత్రను ద్రాగి
జలివేంద్రదాపున ✤ నిలువనీక
పట్టణంబుల మాల ✤ పజ్జనడగియుండి
పల్లెలందున దార ✤ సిల్లనీక
పీఠైనతరి మాదు ✤ కేలూతగాని మేటి
మేలు నీటగలిపి ✤ జాలిలేక
అఖిలమాస్వార్జితంబుల ✤ నపహరించి
కుడి యెడమ జూడుడని యగ్రి ✤ కులజులెల్ల
మాలకూడయ్యె సందురీ ✤ మాయయేమొ
దీనపాలన సల్పుమో ✤ దేవ! దేవ! 12



సీ. నిజకులాచారముల్ ♦ నెరపక దుర్వృత్తి
నంటి తిరిగెడివారి ♦ నంటుకొనరొ?
నమ్మించి హితుల మో ♦ సమ్ముజేసెడిహీన
మనుజులతో మైత్రి ✤ మానినారె?
భ్రూణహత్యాదోష ✤ ములు జేయుతులువలన్
వెలివేసి శిశుహత్య ✤ నిలిపినారె?
విధవాంగనలతోడ ✤ విడువక కవగూడు
నధములన్ గడద్రోచి ✤ వదలినారె?
యెట్టిదుర్నయములు జేయ ✤ నట్టి మమ్ము
మాయనుజవర్గమైనట్టి ♦ మాన్యులెల్ల
కరము వంచించుచున్నారు ✤ కారణముగ
దీనపాలన సల్పుమో ✤ దేవ! దేవ! 13

సీ. పశుహింస పరపీడ ✤ పాటించుమనుమ్మర
ఘాతుకుల్ ద్విజులనం ✤ గాతులైరి
మద్యపానమున బ్రి ✤ మత్తులు ధూర్తులు
క్షత్రియులను మేటి ✤ మిత్రులైరి
జారచోరకిరాత ✤ జాతిహీనులుకోయ
జనులు వైశ్యులకెంత ✤ ఘనులెమైరి
బండమొండిశిఖండి ✤ దండిదొమ్మరజన్మ
భ్రష్టులుశూద్రుల ✤ కిష్టులైరి
మాయురే! కలియుగవర్త ✤ మానమహిమ
బండ్లనోడలు నోడల ✤ బండ్లునయ్యె
శాత్రవులమైతి మకట దే ✤ శానకిపుడు
దీనపాలన సల్పుమో ✤ దేవ! దేవ! 14

సీ. పరదారగమనంబు । పాపంబనకబట్టి
బలిమినన్యస్త్రీల । గలయవచ్చు
సత్యమే జయమను । సత్సూక్తి విడనాడి
కల్లలాడియు బొట్ట । గడుపవచ్చు
సర్వభూతహితంబు । జరుపగవలెనన్న
నీతివిడచి హింస । నెరపవచ్చు
తలిదండ్రిగురులాది । దైవసములయెడ
పాడిదొరగి మేల । మాడవచ్చు
చేయరానిదుష్కార్యముల్ । జేయవచ్చు
పలుకరానిదుర్భాషల । బలుకవచ్చు
కానిమాస్పర్శ దర్శనాల్ । కానిపనులో
దీనపాలన సల్పుమో । దేవ! దేవ! 15

సీ. పాపభీతియు లేని । పశులు కృతఘ్నులు
నురువర్ణబాహ్యులం । చెరుగరొక్కొ?
దుష్టులు దుర్మతుల్ । ద్యూతక్రీడాసక్తు
లిల సంఘబాహ్యులం । చెరుగరొక్కొ?
కులమును దిగనాడు । కుమతులు వ్యభిచారు
లస్పృశ్యులనియేల । యరయరొక్కొ?
కల్లబొల్లులుకూడుగా । గల్గుమటుమాయ
వార్లవాచ్యులటంచు । దలపరొక్కొ?
మాయమర్మంబు లెరుగక । మసలునట్టి
మమ్ముహింసించుచున్నారు । మాయనుజులె
వారికెల్లను సుజ్ఞాన । సారమిచ్చి
దీనపాలనసల్పుమో । దేవ! దేవ! 16



సీ. పరిభుక్ష్యాసనాలందు । పాఠశాలలయందు
రైలులందున పొత్తు । గలుగకున్న?
సంతకూటములందు । సభలందు మరితీర్థ
యాత్రాదులందంటు । నలమకున్న?
పట్టణంబులయందు । బజారులందు మా
కరపదస్పర్శన । గలుగకున్న?
వ్యవహారములయందు । వైద్యాలయములందు
మాలమాదిగలనో । ముసలకుంద్రె?
యిట్టిసంబంధములు కల్గ । గిట్టునట్లు
కానబడుచున్న సత్యంబు । కడకు ద్రోచి
మమ్ము హింసింతురీమాయ । మర్మమేమొ
దీనపాలన సల్పుమో । దేవ! దేవ! 17

సీ. మమ్ముతాకినయట్టి । యున్మహానుభులకు
గురుతరమహాసుముల్ । కొరతవడెనె?
మాయంటుసోకిన । మహాసత్పురుషులకు
పరమధర్మంబులు । మసుగుబడెనె
మమ్మంటివారలోన । గ్రిమ్మినవైశ్యులు
దారిద్ర్యదేవత । దాసులైరె?
మామైల యలసుంగ । మసలెకిమాన్యులు
సిరిచెడి కటకట । జెందినారె?
యింక నెందరినిమమ్ము వేరి । యెంపలేదు
వన్నెవాసియు వారికి । నస్నబడెనె?
సత్యసుజ్ఞానసామగ్రి । జనులకిచ్చి
దీనపాలన సల్పుమో । దేవ! దేవ! 18

సీ. బండశిఖండి లం । బాడిచెంచులకోయు
జనులతో సఖ్యంబు । సలుపరొక్కొ!
మాలిన్యమున మున్గి । తేలెడి మానాది
మూకకిరాతులం । దాకరొక్కొ!
వడ్డిదొమ్మర మొండి । బడ్డిమందుల చాకి
కసటుజనుల గూడి । మసలరొక్కొ!
తులువలు కలుకుక । త్రుల బాణములదీయు
ఖలులతో చేతులు । కలుపరొక్కొ!
కులము హెచ్చించువీరలం । పులుముకొనియు
కులము పేరిట మున్నంటు । కొనక భరత
సాంఘికమతాదిగౌరవా । సక్తి విడిచి
తరిమివేతురు మతసాంప్ర । దాయమనుచు
దీనపాలన సల్పుమో । దేవ! దేవ! 19

సీ. ద్విజుడనటంచు బా । హుజుడనటంచునూ
రుజుడనటంచు పా । దజుడనంచు
కులమెక్కువంచును । గోత్రమెక్కువటంచు
జాతిమెక్కువటంచు । జాటుకొనుచు
నెక్కువల్ తక్కువల్ । లెక్కించినిక్కుచు
తికమకల్పడుచు నా । రకయ చెడుచు
పలుగాకులై గొంతు । కలుకోసికొనుచున్న
చెనటులకును బుద్ధి । జెప్పిమరియు
జాతిమతకులభేదాల । చాందసంబు
వట్టివివి భేషజములని । వరుసజెప్పి
శాస్త్రప్రవేశము ప్రజలకో । బాడుకొల్పి



దీనపాలన సల్పుమో । దేవ! దేవ! 20
సీ. ఇతరదేశములందు । జతవారినిలుశత్రు
తతిగానెంచు ధీ । యుతులుగలరె?
స్వమతస్వదేశీయ । జనులపై భేదంబు
గల్పించి హింసించు । ఖలులుగలరె?
మనుజమాత్రుడు సాటి ♦ మనుజునంటినదోష
మనుచు పందుల నంటు ♦ కొనుటపరువె?
భగవత్ప్రసాదితం ♦ బగుజన్మహక్కును
నంద రేకముఖాన ♦ నొందతగవె?
జనసమున యందరికి మేము ♦ సమముగాదె?
భూతదయ లేదె మరిపాప ♦ భీతిలేదె?
అరరె! యీ ఘోరకృత్యమెం ♦ దైనగలదె?
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ! 21

సీ. మాలమాదిగలిండ్ల ♦ మరగినశునకముల్
వంటపాత్రిలనెల్ల ♦ నంటుచుండ
కాకులు పిల్లులు ♦ గకవికల్ చేయుచు
జేరియుచ్ఛిష్టంబు ♦ జేర్చుచుండ
కుక్కలున్ పందులు ♦ తక్కువగకుండ
తరుచు వాకిళ్ళలో ♦ దిరుగుచుండ
పరిశుభ్రత మెలేని ♦ పశ్వాదులికనెన్నొ
గరిమపై స్వేచ్ఛగా ♦ దిరుగుచుండ
సహజముగుమానవులవాల ♦ సహచరులము
కోళ్ళు పందులు కుక్కలు ♦ కూర్మివలెను
దాపుజేరంగ బాపము ♦ దావరించు

నంచు మనుష్యుల కరము వం ♦ చించుచుందురి
దీనపాలన సల్పవో ♦ దేవ! దేవ! 22

సీ. క్షయమువృద్ధియు జన్మ ♦ జాడలుగనరాక
ప్రజలమాధ్యంబున ♦ ప్రభవమొంది
అట్టియీరూపమీ ♦ యాకారమనరాక
ప్రజలమాధ్యంబున ♦ ప్రభవమొంది
పాడవుకులుచలావు ♦ పాడగనబడరాక
ప్రజలమాధ్యంబున ♦ ప్రభవమొంది
క్రూరపిశాచియు ♦ కారణంబుగ నగ్రి
జాతివారలలోన ♦ జనసమంది
కాలభేదంబులే మార్పు ♦ గలుగబోక
మొదలుతుదిలేక యము నెట ♦ మెదలనీక
బాములనుబెట్టసియంటు ♦ బారినుండి
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 23

సీ. గోరక్షణముజేయు ♦ గోపాలకులద్రోచి
గోభక్తకులనెల్ల ♦ గొలుచుచుందురి
తమమతంబునెసమ్మ ♦ తమసోదరులద్రోచి
యన్యమతస్థుల ♦ నాదరింతురి
తమప్రాణరక్షణ ♦ తెల్పరులనద్రోచి
పగవారిపతన ♦ బ్రిబలియుందురి
అతివిధేయతజూపి ♦ నట్టివారలద్రోచి
అవిధేయులగువారి ♦ నండజేరురి
మంచిచెడ్డలగమనింప ♦ మరచితేమొ
చేలతనమొ యిదేమిదు ♦ ష్కాలమహిమొ



రామ! రామ! భరింపలే ♦ మోమహాత్మ
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 24

సీ. మ్లేచ్ఛులు శిరముపై ♦ మొలగుటొప్పునుగాని
తోడిమానవమైత్రి ♦ గూడరాదు
క్రైస్తవోద్యోగులం ♦ గదియుటొప్పునుగాని
హిందువుచెంగట ♦ కేగరాదు
యాటకత్తెలమోవి ♦ యానుటొప్పునుగాని
మానవంతులగోష్ఠి ♦ నూనరాదు
కటికవారలపొత్తు ♦ గలియుటొప్పునుగాని
యకళంకపంచము ♦ లంటరాదు
యెన్నికొడుగులు వారియం ♦ దినిడియున్న
లోపములుగలసహజన్మ ♦ లోకులెల్ల
వెతకుచుందురు నమ్మ మా ♦ వెతలబాపి
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 25

సీ. అస్పృశ్యనతిహీను ♦ నరయనేరనిదుష్ట
ప్రజలసంఘంబులే ♦ ప్రబలుచుండె
అస్పృశ్యనతిచోరు ♦ నరయనేరనియావి
గీతులప్రియములే ♦ నెగడుచుండె
అస్పృశ్యనతిపాపి ♦ నరయనేనికూళ
కూటంబులెన్నియో ♦ గూడుచుండె
అస్పృశ్యచండాలు ♦ నరయనేనినర
హశు పాపంబులే ♦ పండుచుండె
ఔర! యస్పృశ్యుడెవ్వడో ♦ యరయలేక
మానవంతుల మన్నన ♦ మానపరచు

కష్టజనులకుసద్బుద్ధి ♦ గఱపివేగ
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 26

సీ. సేద్యంబు చెమటోడ్చి ♦ చేయుచున్నడపని
యుపవాసములనిక్కి ♦ యుండవలసె
బానిసలట్లరే ♦ ల్పవలుకష్టించియు
ఘోరదారిద్ర్యిన ♦ కుఱింగవలసె
హిందుధర్మమునిర్వ ♦ హించుచుండెడి మేము
కడలేసకడగండ్ల ♦ గుడువవలసె
తమకు మేమెంతయు ♦ దాస్యజనులమన్న
ఘేమునిత్రైము బాధ ♦ జడగవలసె
అకట! గౌరవస్వేచ్ఛల ♦ యాసలుడిగె
నిచ్చలునుమాదుదుస్థితుల్ ♦ పెచ్చుపెరిగె
నింక దేశంబు పునరుద్ధ ♦ రించదలచి
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 27

సీ. దేశోపకారంబు ♦ జేసిడివారమై
నందఱకవమాన ♦ మొందవలసె
జవసత్వసామర్థ్య ♦ చతురులమైనను
బలహీనులయట్లు ♦ సొలువవలసె
నీతికించుకనిల్చి ♦ ఖ్యాతిగన్నకొమ్మ
గుణహీనులనిపించు ♦ కొనగవలసె
సాటిమానవసింహ ♦ శార్దూలములమధ్య
బాలహరిణములట్లు ♦ బ్రతుకవలసె
అకట! గౌరవస్వేచ్ఛల ♦ యాసలుడిగె
నిచ్చలునుమాదుదుస్థితుల్ ♦ పెచ్చుపెరిగె



నింక దేశంబు పునరుద్ధ ♦ రించదలచి
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 28

సీ. పలుతరజీవనో ♦ పాధులిచ్ఛావృత్తి
లోనగమిచేద్యాటు ♦ లొందవలసె
అంటగూడదటంచు ♦ నణగదొక్కుటచేత
పెరవారిమతమున ♦ జెరుగవలసె
పదులకేబదులెంచి ♦ బాకీలలోముంచ
పరసీమలంజేరి ♦ బ్రతుకవలసె
వసుధనుజీవచ్ఛ ♦ వంబులవలె జేయు
నూరుపేరునుమాసి ♦ యుండవలసె
నాత్మసోదరులాపన్ను ♦ లని మొరింగి
జాలిదలపరుమాయను ♦ జన్మలకట!
భ్రాతృభావంబువారి కే♦ర్పడగజేసి
దీనపాలన సల్పుమో ♦ దేవ! దేవ! 29

సీ. ఏజాతిదాస్యంబు ♦ నేపారజేయును
కౌటిల్యరహితమై ♦ గాలిలుమండె
ఎవ్వారలేరీల ♦ నొవ్వనాడిన నోర్చి
తమకులాచారముల్ ♦ తప్పరైరి
ఏసంఘమెడలేని ♦ యిక్కట్లలోనుండి
దేశాభిమానపరి ♦ దీప్తమయ్యె
ఏకులబిమ్మలిని ♦ నేహ్యంపుబిగునిని
మొంచక సంఘముల ♦ పెంపుమండె
నెవకు దేశాభ్యుదయముకై ♦ మున్నరాని
బాములనుకేలుబవలు ♦ పడెనట్టి

దీనజనసంఘదుఃఖముల్ ♦ తీర్చివేసి
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 30

సీ. ఆకటిపెనుబాధ ♦ లనుభవించుచునున్న
పంచమాదులనాద ♦ రించరెవరు
అవమానపాత్రులై ♦ నవయుచునున్నట్టి
పంచమాదులదండ ♦ నుంచరెవరు
దేశకాలంబుల ♦ దేరిచూచియునయిన
పంచమాదులనుద్ధ ♦ రించరెవరు
యూడిగంబులనోర్మి ♦ నొందకుండుచునున్న
పంచమాదులగటా ♦ క్షించరెవరు
భావిసుఖదంబగుస్వరాజ్య ♦ పదవికొఱకు
పతనమగుజాతి దుస్థితి ♦ బాయజేసి
చేరదీసియుసిలుగులం ♦ బారదోలి
సానుభూతిని మమ్మేలను ♦ బూనరారు
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 31

సీ. కాఫీహోటేళ్ళకు ♦ కార్లయానాలకు
వెచ్చించెదరు వేన ♦ వేలుధనము
ప్లీడరీఫీజుకు ♦ పాడులంచాలకు
వెచ్చించెదరు వేన ♦ వేలుధనము
మద్యపానాలకు ♦ మరివిలాసాలకు
వెచ్చించెదరు వేన ♦ వేలుధనము
మేలువస్త్రాలకు ♦ మేటివజ్రాలకు
వెచ్చించెదరు వేన ♦ వేలుధనము
కాని, కడుపుమంటకు నేడ్చు ♦ కార్మికునకు



కనికరంపడి కాసయిన ♦ కానివీరు
పిచ్చకుంచాలనొల్లరీ ♦ యిచ్చయేమి
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 32

సీ. పటుదర్పమునదివ్య ♦ భవనంబునిర్మించి
పలువిలాసంబుల ♦ బడునొకండు
తనకున్నభూమితో ♦ తనివొందగాలేక
పక్కభూములులాగు ♦ పాపిష్ఠుడొకడు
తనకున్నధనముతో ♦ తనివిజెందగలేక
పేదలపొట్టపై ♦ మోదునొకడు
ఒరులగౌరవమున ♦ కోర్వకునరిగదా
మంచివారికిగీడు ♦ నెంచునొకడు
అన్నమో రామ! యనుచును ♦ నడలునట్టి
కార్మికులదీనగృహములు ♦ గాలిచేత
వానచేతను వరదల ♦ స్థానమగుచు
గోడుజెందిన గన్నెత్తి ♦ చూడరెవరు
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 33

సీ. తనకు గంజిని పోయ ♦ తనివిజెందునుగాని
తనదొంతినుతిండి ♦ దలపబోడు
పెంటపైబెట్టిన ♦ ప్రీతిజెందునుగాని
తనదొంతినుయింటి ♦ దలపబోడు
తనకుగోచీసీయ ♦ తనివిజెందునుగాని
తామేలివస్త్రముల్ ♦ దాల్పబోడు
తనతేమగుడిసెలో ♦ తనివిజెందునుగాని
తామేలుభవనముల్ ♦ దలపబోడు

మాయమర్మంబులెఱుగక ♦ మసలునట్టి
సాధుజంతువులట్టుల ♦ సంచరించు
వారలము మాదు దుఃఖముల్ ♦ తీరవయ్యె
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 34

సీ. వాదించియలన్యాయము ♦ వాదిసుఖించంగ
కార్మికుండలకాయ ♦ కష్టమొందు
వ్రాతలెన్నియో వ్రాసి ♦ వ్రాతకాడుచెలంగ
నిత్యకష్టంబున ♦ నిమ్నుడలరు
చదువుసంధ్యలునేర్పి ♦ చదువరులై సుఖమొంద
కడజాతిశ్రమజేసి ♦ కరుణగాచు
వర్తకాదులజేసి ♦ వర్తకులుజెలంగ
చెమటోడ్చి సేవించి ♦ చెలగుమాల
వారలందరు దేశోప ♦ కారకులన
దేశమాతకువివిధాంగ ♦ తేజులయ్యు
ఘోరదారిద్ర్యదుఃఖాన ♦ గుంగవలసె
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 35

సీ. మేడలుమిద్దెలు ♦ మేలైనవస్త్రాలు
నెవ్వారిశ్రమవల్ల ♦ నెనగెభువిని
రైళ్ళుమోటారులు ♦ రస్తాలుపడవలు
నెవ్వారిశ్రమవల్ల ♦ నెనగెభువిని
పంటలుఫలములు ♦ పలువిధయంత్రమ్ము
లెవ్వారిశ్రమవల్ల ♦ నెనగెభువిని
పలుభూషణంబులు ♦ బహువిలాసంబులు
నెవ్వారిశ్రమవల్ల ♦ నెనగెభువిని



కార్మికులమేనికండలు ♦ కరుగజేసి
యిచ్చుచున్నను దయవీడి ♦ బుచ్చుచుంద్రు
గానకడగొట్టుబిడ్డల ♦ గరుణజూచి
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 36

సీ. కడుజాగ్రత్తనుపంట ♦ క్షామములోబండ
కడుపుకట్టెదరుగదా ♦ కఠినమతిని
నిశలెల్లబాలముల ♦ నీరుగట్టెడియెడ
శ్రమదలంపరుగదా ♦ శత్రువులకు
భూమినిదున్నియ ♦ బ్బురపుపంటలదీయు
కనికరింపరుగదా ♦ కష్టమరసి
పదిలంబుగావారి ♦ పశువులబోషింప
పరువుసిల్పరుగదా ♦ ప్రాజ్ఞులగుచు
నొడలిలోరక్తమాంసాదు ♦ లుడుగగానె
రోగజాలంబుచే మేము ♦ రోజుచుండ
కండ్లజూడరుతెలపరు ♦ కరుణమాలి
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 37

సీ. మిడిమిడియెండల ♦ మేముకృశింపంగ
భవనాలలో సౌఖ్య ♦ పడుచునుండ్రు
నిశలెల్లబాలముల ♦ నిదురమానియుండ
పరుపులపైవారు ♦ పవ్వళింత్రు
వేళకుభోజనా ♦ లేలేక చిక్కెండ
పంచభక్ష్యాలారగించుచుండ్రు
చలిబాధచే నింటో ♦ సంకటపడుచుండ
కాశ్మీరశాలువాల్ ♦ గప్పుకొందుర్

అకట! వారిచ్చుకానుల ♦ కనవరతము
గొప్పవిలువను జెప్పుచు ♦ గొణుగుచుందురి
క్షేమమిసుమంత లేకుండ ♦ జేయుచుంద్రు
దీనపాలనసల్పవేమొ ♦ దేవ! దేవ! ౩౮

సీ. ధర్మంబునందలి ♦ మర్మంబులను జెప్పి
న్యాయవాదనటంచు ♦ నడచునొకడు
నచ్ఛాత్రులను జేర్చి ♦ చదువుసంధ్యల జెప్పి
బడిపంతులనటంచు ♦ నడుచునొకడు
పరిపాలనోద్యోగ ♦ పటిమజూపుదునంచు
కోటుబూటుధరించ ♦ గోరునొకడు
తాతతండ్రులు చాల ♦ ధనముగూర్చిరటంచు
మేడదిగకపైన ♦ మెలగునొకడు
వీరలీరీతి కృషి సెల్ల ♦ వీటిబుచ్చ
గష్టములు లెక్క చేయక ♦ తుష్టితోడ
పాటుబడుచుండు పాటక ♦ పరిజలయొక్క
జోలిదలపరు కన్నెత్తి ♦ జూడరెవరు
దీనపాలనసల్పవేమొ ♦ దేవ! దేవ! 39

సీ. ప్రకృతిమాతతనంత ♦ పరిజలకు సమముగ
వలయునాహారంబు ♦ గలుగజేయు
నారుబోసెడివాడు ♦ నీరు బోయడె యను
సామెత పెద్దలు ♦ చాటుచుండ
తమయవసరము లెం ♦ తయు మించగా కొంద
రధిక భాగంబుల ♦ నపహరించి
బ్రతుకులచే నన్న ♦ వస్త్రాదిహీనులై



సవయుచునిమ్ముల ♦ చివుకుచుండ
దైవసృష్టికి పక్షపా ♦ తంబుగూర్చి
సర్వస్వామ్యమ్ము వారివ ♦ శమ్ముజేసి
కొనుచుకోట్లుగడింతురు ♦ కొందరవుర!
దీనపాలనసల్పవేమొ ♦ దేవ! దేవ! 40

సీ. సౌధాగ్రసీమల ♦ సంచరించిననేమి
దీనులదుర్దశల్ ♦ తీర్పనపుడు
మృష్టాన్నభోగిమై ♦ తృప్తినొందిననేమి
పేదలకిసుమంత ♦ బెట్టనపుడు
కోట్లకొద్దిధనంబు ♦ గూర్చినఫలమేమి
కడుబీదయశ్రువుల్ ♦ తుడువనపుడు
యున్నతపదవులం ♦ దున్నఫలంబేమి
కరుణననాథుల ♦ గాంచనపుడు
మేడమిద్దెలుభోగమ్ముల్ ♦ మిథ్యయనుచు
ధనముధాన్యంబు పదవిదం ♦ ధనమటంచు
ధర్మసంస్థాపనమె శాశ్వ ♦ తమ్మటంచు
దీనపాలనసల్పవేమొ ♦ దేవ! దేవ! 41

సీ. నదులన్ని సంద్రిని ♦ యుదరంబునింపిన
ఫలితంబు సుంతైన ♦ గలుగుచున్నె?
జలరాశిలోవాన ♦ చక్కగా వర్షించ
నేప్రాణికైనత ♦ మించుచున్నె?
వెన్నెల యడవిలో ♦ నున్నచో నాహ్లాద
మెవ్వారలకునయిన ♦ నొసగుచున్నె?
పాడుగేహమున దీ ♦ పము నెత్తి పనివడి

పరమోపకారమై ♦ బరగుచున్నె?
అటులె మనుజులు భాగ్యభో ♦ గ్యాలకలిమి
యుంటనిడుదురు పేదల ♦ గంటగనరు
మేటిదర్జావిలాసాల ♦ మెప్పుకొరకు
చేయుఫలమున్నె? కొంతగాని ♦ చేతలార!
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 42

సీ. చావుపుట్టుకలు సృ ♦ ష్ట్యాదినుండియు నేటి
వరకు ననంతమై ♦ జరుగుచుండె
పూజ్యులు సకలసా ♦ మ్రాజ్యాభిషిక్తులు
భూతలంబేలిన ♦ పుణ్యపరులు
చనిరెందరో మహా ♦ ఘనులు నైశ్వర్యాన
ధనదునిమించిన ♦ ధనికవరులు
చనిరెందరో ధైర్య ♦ సాహసబలయుతుల్
పండితుల్ సుకవు ల ♦ ఖండయశులు
పంతమున నెవ్వరేది ర ♦ వ్వంత వెంట
గొంచుబోయిరె? పోలేద ♦ టంచు దెలిసి
మోహజాలంబునం జిక్కి ♦ మూర్ఖనరులు
సిరులు తనువులు స్థిరమని ♦ మురియుచుండ్రి
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 43

సీ. కోపించి పైబడి ♦ కొట్టినగొట్టుక
సతమునత్యాగ్రహ ♦ శపథమూని
తిండ్రించి పైబడి ♦ తిట్టినదిట్టుక
సతమునత్యాగ్రహ ♦ శపథమూని
తినదిండి లేకుండ ♦ తీరనివెతకట్టు



సతముసత్యాగ్రహ ♦ శపథమూని
నిష్కామతనుబూని ♦ నిలువెల్ల నర్పించి
సతమునత్యాగ్రహ ♦ శపథమూని
తన్నుతా గాల్చుకొని నంత ♦ తమ్ముమిగుల
దివ్యతరమైన వెలుగిచ్చు ♦ దీపమట్లు
మహా[illegible]సత్యాగ్రహముపూని ♦ నంచరించు
వారలము మాకు కడగండ్లు ♦ దీరవయ్యె
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 44

సీ. కటకటా! మేము ని ♦ ష్కారణమ్ముగ భ్రాతృ
వరులచే వంచింప ♦ బడుటయొకటి
అఖిలమాస్వామ్యమ్ము ♦ లపహరించుకతాన
దేశదిమ్మరులమై ♦ తిరుగుటొకటి
ఆలుబిడ్డలతో న ♦ హర్నిశల్ చెమటోడ్చి
మలమలపస్తుల ♦ మాడుటొకటి
బలవిభవంబులన్ ♦ బాయుటయే గాక
బహురోగముల బాధ ♦ బడుటయొకటి
యొకటిరెండననేల మా ♦ యుసురులకును
దుర్దశలకోట్లుగుంపు మా ♦ తోడబుట్టి
గాసినొందించుచుండె నే ♦ కరణిమనము
దీనపాలనసల్పుమో ♦ దేవ! దేవ! 45

సీ. భారంబనక వలు ♦ పాట్లునొందుచునున్న
చివరకుదమ్మిడీ ♦ చేతలేదు
జీవితకాలంబు సేవ ♦ జేయుచునున్న
కుడుపంగకడుపార ♦ కూడులేదు

పశువులవలెనదా • పరిచర్యలను జేయు
గౌరవించెడువారు • గానరారు
కలకాలము రీతి • కడుదుస్థితులనున్న
మామొరాలించి మ • మ్మోమ రెవరు
అకట! మాజీవితం బిట్టు • లడవిగాచి
నట్టివెన్నెలయయ్యెనిం • కెల్లమనము
కరుణతో మాదుకపగండ్ల • గనులజూచి
దీనపాలన సల్పుమో • దేవ! దేవ! 46

సీ. నిరుపేదజనులము • నిరపరాధులమమ్మ
గఠినచర్యలనొంప • గానిపనియ
టంచునొక్కరు దయ • నెంచరు కటకటా!
మనుజులమనుమాట • మరచిమరియు
కడనెట్టి వెలిబెట్టి • యుసుగనిదీర్ఘక్రో
ధములచే కడునధో • గతులజేసి
యభివృద్ధిమార్గాల • కడ్డంకులను బెట్టి
చీడపురుగులుచెట్టు • జెఱచుభంగి
భావిభాగ్యోన్నతుల నెల్ల • బడయకుండ
జేసినిరతంబు చుల్కన • జేసిగాసి
ననుభవింపంగ జేతురీ • మనుజవరులు
దీనపాలన సల్పుమో • దేవ! దేవ! 47

సీ. అగ్నివర్ణములవా • రధికులమని యెంచి
భావిసౌఖ్యము భంగ • పరచుచుంట
రయితులెల్లరు దయా • రహితులై శాత్రవ
భావంబుతో జూచు • పగిదినుండ



హితులెల్లరీర్ష్యాప • హితచిత్తులై మృగ
వితతిగారోసెడి • విధమునుంట
తోడివారము వారి తోబుట్టులటులమే
లెంచస్వామ్యములపహ • రించుచుంట
కాయకష్టంబునకు ఫల • మీయకుంట
చూడనిది యెల్లరికి నెంత • శోకకరము
శాపమో లేక మాచేయు • పాపఫలమొ ?
దీనపాలన సల్పుమో • దేవ! దేవ! 48

సీ. ఆర్త్రరక్షణ పరా • యణమే యహింస య
న్పరమధర్మముయొక్క • గురుతునెరిగి
శరణార్థిజనుల ర • క్షణమున్నదనగూర్చ
నంచుదీనుల గటా • క్షించనేర్చి
తత్త్వార్థముల నెల్ల • దరచిపరోపకా
రార్థమిదం శరీ • రమని యెరిగి
భరమైన పరపీడ • పాపంబనెడిపల్కు
శాస్త్రసారము మాన • నమునదలచి
మమ్మునితమతోసమంబుగా • మనగనీక
పేరునూరునణంపరగ • గోరుచుందురి
గానమాపాలిదుష్కాల • గతినిగడపి
దీనపాలనసల్పుమా • దేవ! దేవ! 49

సీ వేదవేదులు ధర్మ • విహితమునకృపజేసి
నియమితధర్మములు • నేర్పరైరి
అష్టభోగముల సం • తుష్టి నొందెడివారు
కూడుగుడ్డలు నపహార్నరైరి

వరగనాచార సం ♦ పన్నులౌపండితుల్
పరిశుభ్రతను ♦ విద్యగరపరైరి
నిఖిలభూతంబుల ♦ నింపారుదయజూపు
మాన్యులు మావెత ♦ మాన్పరైరి
"తగపరోపకారార్థ మి ♦ దంశరీర"
మనుసనాతనధర్మంబు ♦ మదినెరుంగు
వారలేమమ్ము దుఃఖాబ్ధి ♦ వైచినారు
దీనపాలన సల్పుమా ♦ దేవ! దేవ! 50

సీ. బుద్ధిప్రసిద్ధిచే ♦ భువిప్రాణికోట్లయం
దధికుండు మానవుం ♦ డంచునెరిగి
ఈశ్వరనిర్మిత మీజ్ఞాన ♦ మిదియని
మరువక తలదాల్చి ♦ మనుటనెరిగి
ప్రపంచధర్మార్థ ♦ పద్ధతుల్పరికించి
దురితంబులనుమది ♦ ద్రుంచుటెరిగి
సాత్వికసుగుణ స ♦ త్సాంగత్యమునదోగి
జననసార్థకమును ♦ సల్పుటెరిగి
అక్కటా! యన్యదేశాప ♦ హాస్యముగను
తోడిహిందువులగుమమ్ము ♦ దూలగొట్ట
ధర్మమెయ్యనుమాదు దు ♦ ష్కర్మమెడపి
దీనపాలనసల్పుమా ♦ దేవ! దేవ! 51

సీ. బ్రాందిసారాయిలు ♦ బాహాటముగద్రావి
పేరిలెడివారంత ♦ పెద్దలైరి
నీచులమనిమమ్ము ♦ నిందించిలెగద్రాగి
విస్కీగొనువారు ♦ విహితులైరి



సోమపానముబోలె ♦ సురనుసేవించెడి
శంకరులకళంక ♦ చరితులైరి
చెట్లుగీసియూకల్లు ♦ చేర్చిపాకలుపాట
నెలకొల్పువారలు ♦ నేతలైరి
కులము శీలంబు సద్వృత్తి ♦ గూలద్రోసి
కపటవేషంబులను పొట్ట ♦ గడుపుచున్న
మోసగాండ్రకుస్వాతంత్ర్య ♦ మొదవెనకట!
దీనపాలనసల్పుము ♦ దేవ! దేవ! 52

సీ. మాకులమ్ముకుభేద ♦ మావంతలేదని
యొక్కంతవిశ్వాస ♦ ముంచకున్న
వెతలొందుమాదు దు ♦ ర్గతులనువారింప
పరితప్తహృదయులై ♦ వగవకున్న
యెన్నిలోపములున్న ♦ హిందుదేశజులమ
టంచుమమ్ముల గౌర ♦ వించకున్న
మాజాతికినిగూడ ♦ మానవసత్త్వముల్
ధర్మమంచుననాత్మ ♦ దలపకున్న
ఋషులసంతతిమేమంచు ♦ ధృతిదలిర్ప
చెప్పుకొన నార్యజనులకు ♦ సిగ్గుగాదె
కాననికభేదబుద్ధులు ♦ కాల్చివేసి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 53

సీ. అధికారులెంతయు నస్వతంత్రులజేయ
జిన్నయుద్యోగాల ♦ జేరుపెట్లు
కానులుగలయట్టి ♦ ఘనులెమాయభివృద్ధి
పాడువడగజేయ ♦ ఖిబిలుపెట్లు

వృద్ధిజేయరుదయా ♦ వృష్టిచేస్వమతస్వ
సంఘమేకీభావ ♦ సాధనమున
ఆలించరోకో యున్న ♦ తాధికారులుమూగ
జీవులమొఱలుస ♦ ద్భావమునను
అగ్రజాతులవారును ♦ నల్పజనులు
ప్రభువరులునింకపండిత ♦ పరమయశులు
దాపుజేర్పరుమమ్మునో ♦ దార్పరకట!
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ

సీ. జీవంబులకుగీడు ♦ జేయకుండుటయెంత
పున్నెమోదీనుల ♦ బోషించుటంత
ఆకొన్నవారల ♦ కన్నంబిడుటయెంత
పున్నెమోదీనుల ♦ బ్రోచుటంత
సప్తసంతానాది ♦ సత్కర్మలెట్టివో
శరణార్థిజనులర ♦ క్షణయునంత
ఈశ్వరోపాసన ♦ యెంతయవశ్యమో
సాటివారినిదయన్ ♦ సాకుటంత
గాక తెలియదొకో నీతి ♦ లోకులకును
తెలియనట్లుండి తెలిసియు ♦ తెగువబూని
స్వార్థపరులెల్లమెగ్గులు ♦ సల్పుచుండ్రి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 59

సీ. చెట్లచేమలయందు ♦ చెలగిజీవులయందు
దేవుండుగలడంచు ♦ దెల్పుమతము
కుక్కకూనాదిగ ♦ కోవిదువరకును
సమతజూపుండని ♦ చాటుమతము



రాళ్లరప్పలయందు ♦ లేళ్లదుప్పులయందు
భగవదంశముజెప్పి ♦ నెగడుమతము
క్రూరసర్పములకు ♦ క్షీరముల్పోయించి
నెనరుచూపించుచు ♦ నెగడుమతము
పుట్టలోనుండివెల్వడు ♦ నట్టిచీమ
చాలులకుజాలివడిచాల ♦ సాకుమతము
మమ్మునబట్టిహింసించుచు ♦ మసలుచుండె
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 60

సీ. ప్రేమభావంబున ♦ పరవారిజూడని
మతమేలకాల్పనా? మనుజులకును
తనవలెనితరుస ♦ తనియింపజాలని
మతమేలకాల్పనా? మనుజులకును
సత్యభావంబున ♦ సమతజూపింపని
మతమేలకాల్పనా? మనుజులకును
కరమనురక్తిని ♦ కడవారిజూడని
మతమేలకాల్పనా? మనుజులకును
ప్రక్కసోదరుసేవయే ♦ వరదనీకు
నింపుగూర్చెడునదియె ♦ సత్యంపుమతము
అట్టిమతమన్నియెడలను ♦ గట్టిపరచి
దీనపాలనసేయుమో ♦ దేవ దేవ

సీ. మతకులద్వేషాంధ ♦ మమతలులేకుండ
బరదేశములుస్వేచ్ఛ ♦ బడయుచుండ
నీవునేననుభేద ♦ భావంబులేకుండ
సమతతత్వజ్ఞాన ♦ సభలువెలయ

పండితుల్ప్రౌఢగాన ♦ కుండపంచనజూడ
పామరులెడయింక ♦ బ్రతుకుటెట్లు?
సమతసద్గుణనిధుల్ ♦ స్వార్థపరులకోడ
మాజాతిఘోరార్తి ♦ మాయుటెట్లు?
కంచెయేచేనుమేసిన ♦ కరణిమాదు
సోదరులునాత్మసఖులు న ♦ న్యాయచేత
మమ్మునలయించుచుండిరీ ♦ న్యాయమేమొ!
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 54

సీ. సకలసంస్థలకు నా ♦ చార్యులమని విఱ్ఱ
వీగ పేదలనేడి ♦ పించువారు
మాయున్నతికినంత ♦ రాయముగల్పించి
బానిసంబునకు లో ♦ బరచువారు
నోరెరుంగనిమమ్ము ♦ దూరంబునందుంచి
కుత్సితాలోచనల్ కూర్చువారు
మచ్చికతోఁజేర్చి యిచ్చకంబులుపల్కి
చివరకప్పులపాలు ♦ చేయువారు
బ్రతుకుదెరువుకువ్యూహముల్ ♦ పన్నిసౌఖ్య
జీవనోపాధులను మమ్ము ♦ జెందకుండ
వెతలఁద్రోతురు వేవేల ♦ గతులనకట!
దీనపాలనసల్పవో ♦ దేవ! దేవ! 55

సీ. కటికిపస్తులచేత ♦ గడుపుచున్ననుగాని
వారియన్యాయములు ♦ తీరవయ్యె
పందిరిపాకన ♦ వాసంబుగానున్న
వారికుత్సితములు ♦ తీరకుండె



శౌర్యహీనులయట్లు ♦ చరియించుచున్నను
వారిమత్సరములు ♦ తీరకుండె
నూరికెవెలుపల ♦ నుండిబ్రతుకుచున్న
వారికన్నులును చ ♦ ల్లారకుండె
అరమరలొకింతయునులేక ♦ వరలుమమ్ము
వాసియింతయులేకుండ ♦ గాసిబెట్టి
బ్రతుకుతెరువెల్ల గడుభంగపరతురకట
దీనపాలనసల్పవో ♦ దేవ దేవ 56

సీ. ఎడలేనియిడుమల గుడుచు ♦ చొక్కక్షణంబు
యుగముగాగడుపుచు ♦ బాగులుచుండ
అన్నవస్త్రములకా ♦ పన్నులమైనదా
క్షితిక్షామమునకునా ♦ హుతిగనుండ
లోకులెల్లరుమమ్ము ♦ లోకువతోజూడ
దినమొకయేడుగా ♦ మనుచునుండ
చావమోదుచునున్న ♦ సత్యాగ్రహముబూని
వేలవత్సరములు ♦ వేచియుండ
గతులులేకుండెపో ♦ హెచ్చువెతలుగలుగ
నెట్లుధైర్యంబుగలుగునిం ♦ కెట్టిబ్రతుకు
యిట్టితరిమాకునీవుగా ♦ కెవరుదిక్కు
దీనపాలనసల్పుము ♦ దేవ! దేవ! 57

సీ. సవరింపరలసంఘ సం ♦ స్కారపరులుమా
బీదలకష్టముల్ ♦ బీఱువాఱ
ఈయరుభరతజా ♦ తీయసమానసో
దరులకుజన్మస్వా ♦ తంత్ర్యములను

అందరికిన్ జన్మ ♦ హక్కులు సమమను
ఇస్లాముమతమన్ని ♦ యెడలవిరియ
మాయందువలపక్ష ♦ మావంత లేనట్టి
క్రైస్తవమతమెల్ల ♦ కడలనిండ
సకలధర్మార్థములకును ♦ స్థానమైన
పరమహిందూమతంబుదు ♦ ర్భరవిఘాత
కారణంబైనకులమత ♦ భారమునను
చిల్పబడియక్రమముగా న ♦ శించుచుండె
దీనపాలనసల్పుమో దేవ దేవ 62

సీ. మతములందున పర ♦ మార్థంబుగలదని
లేదనియెడిపెద ♦ వాదమేల
మతినిర్మలంబైన ♦ యతులకుహితులౌను
"మతియెంతో గతియంత" మనుజులకును
జీవులందున హేయ ♦ భావంబుగలవారు
దుర్గుణంబుల దల ♦ దూగువారు
నాత్మవత్సర్వంబు ♦ నాదరించనివారు
దీనులపై దయ ♦ లేనివారు
మనుజుడీశ్వరప్రతిరూప ♦ మైనయట్టి
వాడటంచును దెలియని ♦ మూఢబుద్ధి
బరులనిందించుచుండెడి ♦ పాతకులకు
మతముచేతను నెటుల స ♦ ద్గతిఘటించు
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 68

సీ. మతమందుగలపర ♦ మార్థంబెరిగికాదు
క్రైస్తవమతములో ♦ గలియుచుంట



అగ్రజాతులవార ♦ లక్రమంబుగ మమ్ము
తొలగించిసుఖముల ♦ దూరపరచి
లెక్కకెన్నగరాని ♦ యిక్కట్లలో బెట్టి
మనుజులమనుమాట ♦ మరచిమఱియు
న్యాయంబువీడియు ♦ న్యాయంబునోడిగట్టి
స్వార్థపరత్వాన ♦ జరిగియాత్మ
గారవంబింత లేకుండ ♦ కడనుబెట్టు
కారణమున సనాతనా ♦ చారహిందు
మతమువీడుటమాకు స ♦ మ్మతమునయ్యె
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 64

సీ. న్యాయంబుదొరుకదు ♦ కాయంబు హేయంబు
పుట్టముల్ దొరుకవు ♦ తిట్టులెన్నొ
అన్నంబుతక్కువ ♦ బన్నంబులెక్కువ
మానంబుహీనంబు ♦ మాయలెన్నొ
విద్యలుశూన్యంబు ♦ విఘ్నంబులధికంబు
ధైర్యశౌర్యములు సుం ♦ తైన లేవు
రోగముల్ ఘోరముల్ ♦ భోగముల్ దూరముల్
శుభ్రతశూన్యంబు ♦ సుఖము లేదు
అరరె! మాదగుబ్రతుకంత ♦ యతుకుగాదె
అట్టిహైన్యంబునెన్నాళ్ళు ♦ లనుభవింతు
మార్తరక్షకమమ్ముల ♦ నాదరించి
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 64

సీ. విద్యలెన్నియునేర్చి ♦ విబుధుడైననుగాని
అస్పృశ్యుడేమాల ♦ దన్నభ్రమను

పరమశుచిత్వాన ♦ బరగుచుండినగాని
యస్పృశ్యుడే మాల ♦ డన్న భ్రమను
భాగ్యభోగ్యంబులో ♦ ప్వారుచుండినగాని
యస్పృశ్యుడే మాల డన్న భ్రమను
కందర్పుమించిన ♦ కడురూపసియునైన
యస్పృశ్యుడే మాల డన్న భ్రమను
విద్యశుచిధనరూపముల్ ♦ వేగద్రోసి
తాతతండ్రులననువడి ♦ తథ్యమంచు
దూరదూరాన ద్రోతురీ ♦ ఘోర మేమొ?
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 65

సీ. ఖద్దరుద్యమమును ♦ కడుముదంబునజూపి
కడజాతియనిమమ్ము ♦ కడలనుంతురు
బైయిండియనులీగు ♦ పట్లశ్రద్ధనుజూపి
మాలవారలమాట ♦ మరచియుందురు
రైతుసంఘములందు ♦ ప్రీతియెంతయుజూపి
దీనజాతులమొఱ ♦ ధిక్కరింతురు
మహిళాభివృద్ధికి మనములరంజిల్లి
నిమ్నులప్రక్కను ♦ నిలువబోరు
మాలసంఘాలమాటను ♦ మఱచియున్న
యితరసంఘాలసేవన ♦ వితయగాదె
దీనజనసేవనముగాదె ♦ దేశసేవ
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 66

సీ. నదులునదంబులు ♦ నగములునాణెముల్
చదువులుసంధ్యలు ♦ సంద్రములును



ధనములుధాన్యముల్ ♦ వనములువృక్షముల్
భూములుగృహములు ♦ భూరిమణులు
రత్నాల్ భూషణాల్ ♦ లిత్నాల్ లీలము
గుళ్లుగోపురములు ♦ గోగణములు
భోగము ప్రాగము ♦ త్యాగము యజ్ఞములు
సృష్టిసర్వంబును స్వేచ్ఛతోను
ఆదికాలంబునందున ♦ నందరేక
సోదరులరీతిబొందుచు ♦ సుఖములొంద
అగ్రజాతులునేడుపేరాస ♦ చేత
దైవసృష్టికిపక్షపా ♦ తంబుజేసి
పతితులనిపందలనిమమ్ము వెతలనిడిరి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 67

సీ. భారతదేశాన బరిభవించి ♦ ఫలమేమి
స్వేచ్ఛావిహారంబు ♦ జేయనపుడు
పూజ్యమౌ దేశాన ♦ బుట్టినఫలమేమి
తినతిండిలేకుండ ♦ దిరుగునపుడు
పావనదేశాన ♦ పరిఢవిల్లిననేమి
అజ్ఞానమునబడి ♦ యణగునపుడు
విబుధులదేశాన ♦ విలసిల్లిఫలమేమి
నీచజంతువులట్లు ♦ జూచునపుడు
పావనంబునుజ్ఞానంపు ♦ తావలంబు
దేశములకెల్లదివ్యమౌ దేశమందు
పతితులై తిమిమాదు దు ♦ ర్గతిదలంచి
దీనపాలనసల్పవే ♦ దేవ దేవ 68

సీ. బహునాగరికతను ♦ బరగుచుండిన నేమి
యంతరానితనాన ♦ నలయునపుడు
పాలుపాయసములు ♦ గ్రోలుచుండిన నేమి
యంతరానితనాన ♦ నలయునపుడు
ధౌతంపువసనాల ♦ దాల్చుచుండిన నేమి
యంతరానితనాన ♦ నలయునపుడు
సత్యశౌచంబుల ♦ సతతముండిన నేమి
యంతరానితనాన ♦ నలయునపుడు
కఠినకారాగృహంబున ♦ గట్టివైచి
భోజ్యములు పెక్కులొసగిన ♦ భోగమగునె
యంతరానితనంబున ♦ నంటగట్టి
యుంచినన్నాళ్ళ స్వేచ్ఛాదు ♦ లొదవవెపుడు
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 69

సీ. చలికాలమున శాలు ♦ వలుగప్పకొనువాడు
వేసంగిలో గప్ప ♦ వేడ్కపడునె?
చైత్రివైశాఖాలు ♦ చన్నపిమ్మటను మా
మిడిపండ్లపై కోర్క ♦ లుడుగకున్న!
చీకటిశమియింప ♦ జేతదీపికబట్టి
పగటికాలంబునన్ ♦ బట్టగలడె?
కాతగోచీదాల్చి ♦ తనరువాడని యెంచి
తా మేలివస్త్రముల్ ♦ తాల్చకున్న?
కొన్నడే కారణమునసో ♦ నేరుపరచి
యున్న నీయుంటుపోదగ ♦ దన్న భ్రాంతి



పీడకుండుట మిక్కిలి ♦ వింతగాదె
దేశకాలానుకూలంబు ♦ దెల్పివేగ
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 70

సీ. ఏవంకజూచిన ♦ సేవగించెడివారు
కలుషులమనినింద ♦ బలుకువారు
ఎక్కడజూచినన్ ♦ వెక్కిరించెడివారు
దూరదూరముద్రోసి ♦ దూరువారు
ఎచ్చోటజూచిన ♦ నెకసక్కెములతోడ
నిందించినంతస ♦ మొందువారు
ఏలీలజూచిన ♦ గేలిజేసెడివారు
త్రాచుబాములయట్లు ♦ దరుమువారు
హరులుపాపాయపరపీడ ♦ నమ్మటన్న
ధర్మమరయకపటుక్రూర ♦ కర్మలగుచు
మమ్ముహింసింతురీమాయ ♦ మర్మమేమొ!
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 71

సీ. ఒకకేలువాచి యొం ♦ డొకకేలుసుఖమున్న
దేహాలుసుఖముగా ♦ దిరుగగలరె?
ఒకకాలుపెనుబాధ ♦ నకనకబడుచుండ
మనుజుండుసుఖమున ♦ మనగలండె?
కన్నొండుచెడిపోయి ♦ కనరాకయుండిన
నిండుచూపులసుఖం ♦ బుండగలదె
ఉదరరోగంబున ♦ వదరుచుదుఃఖించు
నరుడొండుసుఖమున ♦ నడువగలడె?
అంటరానితనంబున ♦ నన్నవస్త్ర

లోపములవిద్యాశుచిధన ♦ లోపములను
మాదుసంఘంబుమరి దుఃఖ ♦ మందుచుండ
సంఘమందలిసుఖమంత ♦ చనకయున్నె?
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 72

సీ. పాదరక్షలుగుట్టి ♦ పరగ మేలొనగూర్చు
మాదిగనీచు డే ♦ మాడ్కియగును?
వరుసవీధులనూడ్చి ♦ పరిశుద్ధతనుగూర్చు
పాకివాడేరీతి ♦ పామరుడగు?
మృతకళేబరముల ♦ హితవుమైదొలగించు
వెట్టివాడేలాగు ♦ బేలయగును?
తట్టబుట్టలనల్లి ♦ తగుచాకిరీ జేయు
పాలేరువాడెట్లు ♦ పందయగును
వీరలందరికష్టాల ♦ వేడ్కదనిసి
వీరునీచులటంచును ♦ వెక్కిరించు
నగ్రజనులకువిజ్ఞాన ♦ మలర జేసి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 73

సీ. కలరెందరోమహా ♦ ఘనులుభూస్వాములు
పండితమాన్యులు ♦ పరమయశులు
కలరెందరోమహా ♦ ఘనులుజమీందార్లు
కడువిలాసములచే ♦ గ్రాలువారు
కలరెందరోమహా ♦ ఘనులుస్వదేశసం
స్థానాధిపతులు స ♦ త్యాభిరతులు
కలరెందరోమహా ♦ ఘనులుకుబేరుని
దర్పమణంచెడి ♦ ధనికవరులు



వీరలకునిమ్నరక్షణా ♦ వేళమున్న
మాదుకష్టాలుతృటిలోన ♦ మాయకున్నె?
దేశసంక్షోభభారంబు ♦ దీరకున్నె?
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 74

సీ. సత్యంబుగానిమ్న ♦ జాత్యుద్ధరణ దేశ
క్షేమంబనుచుబోధ ♦ జేయుటకును
మాలమాదిగల జ ♦ న్మపుహక్కులనునిచ్చి
సామరస్యంబును ♦ చాటుటకును
కడజాతివారి యి ♦ క్కట్టులమూలమా
నంటరానితనంబు ♦ నణచుటకును
వృత్తివిద్యాది స ♦ ద్వివిధపరిశ్రమల్
స్వేచ్ఛాసుఖాలుచే ♦ కూర్చుటకును
అన్నదమ్ములభాతి ♦ నున్నయంత్యజులంద
రేకసంఘంబని ♦ యెరుగుటకును
నూరికొకరిద్దరీనిధి ♦ నుండిబోధ
జేయవలయును చేయూత ♦ నీయవలయు
దేశహితమతులీరీతి ♦ జేసిరేని
బాసిపోకున్నె? మాదుఃఖ ♦ పటలమెల్ల
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 75

సీ. సంఘసంస్కారులు ♦ చతురులుదాతలు
ధనముగల్గినవారు ♦ దనర జేరి
చేరియూపైనిది ♦ క్రూరంబనుచుదెల్పి
యూరూరబోధన ♦ లొనర జేసి
చేసియూపైనిది ♦ చెడ్డటంచుదలంచు

వారినంతకములు ♦ వరుసదీసి
తీసిగ్రామములందు ♦ దీరుగయస్పృశ్య
తానివారకసంఘ ♦ తతులనుంచి
తీరుగబ్రిదారమును జేసి ♦ తీరవలయు
యిట్టియాందోళనముగడ♦కట్టెనేని
తరలిపోకున్నె? యస్పృశ్య ♦ తాపిశాచి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 76

సీ. విద్యావిహీనులై ♦ విజ్ఞానశూన్యులై
మతమననెరుగక ♦ మసలుమమ్ము
వేలాదిక్రోశముల్ ♦ వెతజెందివచ్చిన
యమెరికాఫాదిరీ ♦ లాదరమున
చదువుసాములునేర్పి ♦ చర్చలుగట్టించి
మతమిచ్చిసోదరుల్ ♦ మాడిక్క జూడ
ఆత్మవత్సర్వంబు ♦ నాదరించుటపర
మార్థమంచునుజెప్పు ♦ వ్యర్థమైన
మృషలుమాత్రముబల్కుచు ♦ మిన్నకుందు
రక్కటా! వేదధర్మోక్తు ♦ లెక్కడుండె?
నేటిబీరమె వీరిబల్ ♦ నీతులహహా!
దీనపాలనసల్పవో ♦ దేవ దేవ 77

సీ. అన్యదేశీయులు ♦ మన్నించిక్రైస్తవ
మతమనునెపమున ♦ హితవుగరపి
యుచితవిద్యనొసగి ♦ శుచిశుభ్రతలనేర్పి
యుద్యోగములనిచ్చి ♦ యుద్ధరించు
చున్నవారలజూచి ♦ యుడుకుచునోర్వక



మత్సరగ్రస్తులై ♦ మండిపడుచు
బీడించిమముదిక్కు ♦ జెట్టియేశ్వమట
యగ్రజాతులకు మ ♦ ర్యాదయయ్యె
అమ్మపెట్టనుపెట్టదు ♦ అడుగుకొనగ
నీయదన్నట్టిసామెత ♦ నిక్కమాయె
నిందునందునసుఖముల ♦ నొందనీదు
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 78

సీ. విరచింపలేమాడు ♦ విపులదుఃఖార్తిని
విశ్వవిద్యాలయ ♦ విబుధులెల్ల
అవమానభాజనం ♦ బైనమాదుస్థితుల్
గ్రంథములవ్రాయరే ♦ ఘనులుకవులు
పాఠ్యగ్రంథములుగ ♦ పాఠశాలలయందు
మాయభాగ్యతబోధ ♦ జేయరాదె
పలుచిత్రములజూపి ♦ పరగుసినీమాల
జూపింపరాదెమా ♦ చోద్యములను
వజ్రఖండంబులట్టుల ♦ ప్రజలయందు
గాఢమగురీతినాటిన ♦ గాఢవిధిగ
వేయిరీతులచాటించి ♦ వేగబ్రోచి
దీనపాలనసల్పుము ♦ దేవ! దేవ! 79

సీ. లోకహితార్థమై ♦ ప్రకటించుసద్గ్రంథ
జాలంబులోకవంక ♦ నోలగింప
మనసోదరులవలెక్ ♦ మనుపంగవలెదీన
జనులనంచోకతట్టు ♦ సభలుచాట
అంత్యజాతులబ్రోవుము ♦ టావశ్యకమటంచు

బోధకులోకచాయ ♦ బోధ కేయు
సకలజాతులుల కేక ♦ శాసనాలోకవైపు
జేసిపరిభుత్వంబు ♦ జెలగుచుండ
మాతృదేశీయులైనమా ♦ భ్రాతృవరులు
దాస్యములుమానరైరియా ♦ దారుణముల
నెడపితలదాచుకొనుటకు ♦ సెలవుజూపి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 80

సీ. సిరికితనమ్ముపై ♦ కురిశిపొంగుచునుండె
సహజధైర్యముకొండ ♦ గుహలదాగ
మానహీనతమూడు ♦ మేనగ్రమ్ముచునుండె
ధీరచిత్తముపాదల్ ♦ దూరుచుండె
అన్నవస్త్రంబులు ♦ సున్నయగుచునుండె
కష్టంపుఫలితము ♦ లక్కడలకేగె
దాస్యశృంఖలములు ♦ బాసిపోవకయుండె
ఆత్మగౌరవమడు ♦ గంటుచుండె
నలువురనుగూడి తోడినా ♦ నవులయటు
లెట్లుబ్రతుకంగగలవార ♦ మెవరుదిక్కు
యిట్టితరిమాకునీవెగా ♦ కెవరుగలరు
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 81

సీ. ఏలపుట్టించితో ♦ యీమాలజాతిని
దాస్యంబంధనముల ♦ దగులునట్లు
ఏలపుట్టించితో ♦ యీదీనజాతిని
స్వేచ్ఛాభిరతులున ♦ శించునట్లు
ఏలపుట్టించితో ♦ యీపేదజాతిని



యాకటిచిచ్చుచే ♦ నడలునట్లు
ఏలనిర్మించితో ♦ యీశాంతయుతులను
నవమానముననోల ♦ లాడునట్లు
భయముభక్తియునోరిమి ♦ పరిభవాది
చింతలనువంతలనుజిక్కి ♦ చివుకునట్లు
యేలపుట్టించితివియింక ♦ యేలరావో
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 82

పాయదేపిడువక ♦ బంధించుదాస్యంబు
నీకటాక్షమొకింత ♦ సోకియున్న
కుఱంగదేదుఃఖార్తి ♦ గొడవలంగుడుపక
నీవొకించుకప్రేమ ♦ నెరపియున్న
దొలగవేయుపవాస ♦ ములదుర్దినమ్ములు
నీనెనరొక్కింత ♦ నెగడియున్న
నిలువదేమాయింట ♦ నిరతంబుశ్రీలక్ష్మి
నీకృపమామీద ♦ నిలచియున్న
మేముగతజన్మమునపాప ♦ మేమిచేయ
నిట్టిగతిసంభవించెనో ♦ యెరుగరాదు
కరుణతోమాదుకడగండ్ల ♦ గనులజూచి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 83

సీ. పాపవేయుసమాన ♦ భారమానూయెందు
దారిద్ర్యదుఃఖనం ♦ తాపములను
పాపవేమాంచేయు ♦ పాపానలజ్వాల
దీనబాంధవుడవై ♦ జ్ఞానమిచ్చి
కూర్చవేనకలసా ♦ భోగ్యన్నతవిభవముల్

చిరకాలదాస్యంబు ♦ దొరగునట్లు
ఏలవేసమధిక ♦ శీలాభ్యుదయపరం
పరలచేమర్యశో ♦ భరముగెడపి
యెడతెగనియట్టి యగచాట్లు ♦ నుడుగజేసి
తోడివారలతో మాకు ♦ తుల్యగౌర
వేద్ధస్వేచ్ఛలొసంగిన ♦ ముద్ధరించి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 84

సీ. అఖిలంబునీవయై ♦ యకళంకమూర్తివై
భువనజాలంబుల ♦ బోషించుప్రోడ
ఆర్తసంత్రాతవై ♦ యనదలబంధువై
ధాతవై నేతవై ♦ దనరువాడ
జీవులకాత్మవై ♦ జీవనాధారమై
భవలతాబంధము ♦ లార్పువాడ
విపదబ్ధిలోబడి ♦ విలపించువారల
నావవైబోషించుదీ ♦ నావనుండ
పరివిమలానందనీపాద ♦ పద్మములను
శరణుజొచ్చితిమింకెద్ది ♦ తెరవులేదు
ఆశ్రయించితిమయ్య ♦ మమ్మాదరించి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 85

సీ. కరుణామయుండవా ♦ మొఱనాలకించవే
ఆలించిదయనుంచి ♦ జాలిపడవె
పరమపూరుషదుఃఖ ♦ భరముమాయించవే
మాయించిమేలెంచి ♦ సాయపడవె
భువనరక్షకహరి ♦ భవమువారించవే



వారించిపాలించి ♦ వరములిడవె
ఆపదోద్ధారకా ♦ యభయంబునొసగవే
యొసగిచేదోడుగా ♦ నుండరావె
పతితజనములపాలి స ♦ త్ప్రభుడవైన
పరమ తేజమనీదృష్టి ♦ బరపిసర్వ
సముడవనునుడిసార్థక ♦ సరణిగాగ
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 86

సీ. గాంధిమాలవ్యాది ♦ ఘనులుభారతదేశ
జాతులసాత్త్వ ♦ రీతిదెలుప
అన్యదేశాలవా ♦ రనుకూలురై యంత్య
జనులసౌకర్యసా ♦ ధనలబెంప
పరమతంబులవారు ♦ పరిభూతులాదీన
జాతిసౌభ్రాతృత్వ ♦ నీతిగరుప
పరిఖ్యాతిమించిన ♦ పత్రికాదులునిమ్న
జాతులనోన్యంబు ♦ జాటుచుండ
యెల్లెడలసర్వసమతయే ♦ వెల్లివిరియ
దేశమింతయుస్వాతంత్ర్య ♦ దీక్షనుండ
మమ్మువెలిద్రోయు నగ్రకు ♦ లమ్ములకట!
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 87

సీ. దరిలేనిదారిద్ర్య ♦ తమసమ్మునుమాయించి
ఘనతరభాగ్యభో ♦ గ్యములనొసగి
నీచస్వభావదు ♦ ర్నీతులనడగించి
పటుతరజ్ఞానసం ♦ పదలనొసగి
కడగానరానిసం ♦ కటములబరిమార్చి

దీనజాతులకొక్క ♦ తెలివుజూపి
మానవసహజసామర్థ్య ♦ చాతుర్యముల్
ధైర్యశౌర్యములుత ♦ ద్దయునొసంగి
సత్యశౌచదయాదిల ♦ క్షణములిచ్చి
భక్తిభుక్తియుధీశక్తి ♦ యుక్తిమాకు
సమకురగఁజేసిసర్వసౌ ♦ ఖ్యములనొసఁగి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 88

సీ. మాకులమ్ములకుసర్వ ♦ మానవసత్వముల్
నరగసంప్రాప్తించు ♦ తరుణమెపుడొ?
కుడువనన్నముకట్టు ♦ కొనవస్త్రములసిరి
గలిగిసుఖించెడి ♦ కాలమెపుడొ?
నీచజంతువులట్లు ♦ జూచెడియవమాన
ఘోరదుఃఖాగ్నిచ ల్లారునెపుడొ?
అగ్రజాతులవా రనుగ్రహంబునమమ్ము
మదినిమానవులను ♦ నుదినమెపుడొ?
నలువురనుగూడి తోడిమా ♦ నవులయట్లు
పరిసమంబుగతలలెత్తి ♦ తిరుగునెపుడొ?
ఆర్తజనులకు సంతాప ♦ మడగునెపుడొ?
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 89

సీ. అస్పృశ్యతాగ్నికి ♦ నాహుతియగుచున్న
మమ్ముద్ధరించెడి ♦ మార్గమునకు
జిదజిదలాడుమా ♦ చిరుతేమగుడిసెల
కాపురాల్విడిపించు ♦ కాలమునకు
తమిదీరభుక్తియిం ♦ తయులేనియూకటి



పిచ్చిచల్లార్చెడి ♦ రక్షణకును
బానిసంబునకునై ♦ బంధించునంకెళుల్
తెగద్రెంపివేసెడి ♦ తెలివునకును
పాలకులకెంతమాయందు ♦ జాలిగలదు
సాయపడదరుకడగి దేశీయులనెడి
ఆశలన్నియుసిందు ను ♦ న్నామెనింక
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 90

సీ. పశుబలంబునహింస ♦ పరచునిర్దయులను
ఏలమన్నించితో ♦ యెరుగరాదు
ధనమదాంధులుసాధు ♦ జనులనుబాధించ
నూరకుంటివదేమి ♦ కారణంబొ
నిరపరాధులబట్టి ♦ నిందించుపలువల
గనికరించితివెంత ♦ కరుణగలదొ
హా! కఠినాత్ముల ♦ హస్తంబులందుమే
మీరీతినడలంగ ♦ నేలరావొ
ఏరికపరాధులముగాము ♦ యేమునీకు
రహినిరక్షించదగినవా ♦ రలముగామె
అభయమొసగవెయతులిత ♦ శుభములిడవె
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 91

సీ. బంధించిబహువిధ ♦ బాధలబీడించి
ఎంతకాలమ్ముహిం ♦ సింతురొక్కొ?
సకలసంపదలకునే ♦ లికలయ్యునెన్నాళ్లు
కఠినచర్యలనమ్ము ♦ గాంతురొక్కొ?
ఆర్తులమగుచుమే ♦ మంగలార్చుచునుండ

నెన్నాళ్లుమమిట్లు ♦ శేతురొక్కొ?
హీనులుగాపరా ♦ దీనులుగా జేయు
చైదంబులెన్నాళ్లు ♦ సాగునొక్కొ
అహహా! లభియించెనత్యాగ్రి ♦ హోయుధంబు
మూర్ఖతనుగల్చిస్వాతంత్ర్య ♦ మునుగ్రహించు
కాలమే తెంచెశుభసూచ ♦ కములుదోచె
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 92

సీ. దేశమీవిధినున్న ♦ దీరవుయిక్కట్లు
సత్యవంతులవూస్కి ♦ రిత్తయగునె!
పరిభూతులై నిరం ♦ తరమేకరీతిగా
నున్నమాదుఃఖార్తి ♦ యుచితమగునె?
నల్లరాల్బిద్దలౌ ♦ నరఘోషచేసను
పెద్దలవాక్యంబు ♦ వ్యర్థమగునె?
పోరునష్టముదెచ్చు ♦ పొందెలాభమువచ్చు
నన్నయానతూస్కి ♦ భిన్నమగునె!
కాలమొకరీతిగానుండ ♦ జాలదెపుడు
ధర్మసంరక్షణార్థమై ♦ ధన్యమూర్తు
లుద్భవించిరిదీనుల ♦ నుద్ధరించ
దీక్షబట్టిరిమాబెతల్ ♦ దీరకున్నె?
దీనపాలనసల్పవె ♦ దేవ దేవ 93

సీ. తమదేశవాసులు ♦ స్వమతసోదరులేదు
కోట్లనిమ్నులకెగ్గు ♦ కోరిచేసి
పెరవారలగజూచి ♦ దరిజేరరాకుండ
నన్నిస్వతంత్రింబు ♦ లపహరించి



పరదేశమందున్న ♦ పాలకులకుచేతు
లనుచాచిస్వాతంత్ర్య ♦ మునుబడయగ
గోరుటయదిరిత్త ♦ కోర్కెలుగాకను
కొనసాగునేదీన ♦ జనులదుఃఖ
ములనుబోద్రోలదేశంబు ♦ పూనువరకు
వాదులాడినయదివట్టి ♦ సోదగాదె
గెలిచిముందింటరచ్చను ♦ గెలువవలయు
ననెడిన్యాయంబునీయుగ్రి ♦ జనులకొనగి
దీనపాలనసల్పవె ♦ దేవ దేవ 94

సీ. ఎన్నిదినమ్ములీ ♦ బన్నంబులొందుచు
దిక్కుమొక్కునులేక ♦ దిరుగవలయు?
నెంతకాలంబిట్లు ♦ సంతాపమునమ్రగ్గి
యంగలార్చుచునడ ♦ లంగవలయు?
నెన్నాళ్ళమేమిట్లు ♦ లెసలేనియవమాన
మొందియవార్నిశల్ ♦ గుందవలయు?
నెంతకాలంబిను ♦ మంతస్వతంత్రత
స్వార్జితంబులులేక ♦ జావవలయు
శేరి! శరణార్థిజనులనా ♦ లించువారు
లోకమిదిగాదెధర్మముల్ ♦ లేకయున్నె?
కరుణతోమాదుకడగండ్ల ♦ గనులజూచి
దీనపాలనసల్పుము ♦ దేవ దేవ 95

సీ. పేరునమన్నించి ♦ పిలచుచుమాతోడ
మిత్రిభావంబున ♦ మెలగుచున్న
మాలమాదిగవా ♦ ములలోనజొరబడి

మాదుస్థితికిదుఃఖ ♦ మందుచున్న
సాహసంబునహస్త ♦ స్పర్శనగావించి
మంచితనాన ♦ ప్రేమించుచున్న
త్యాగశీలురకెగ్గు ♦ తప్పకుండగజేయు
స్వార్థపరులయొక్క ♦ జడతమాన్పి
జాతిమతగర్వితులయవి ♦ నీతిబాపి
పాడునాచారములనోల ♦ లాడుకంటె
నీతిముఖ్యంబు మానవ ♦ జాతికంచు
దీనపాలనసల్పుమా ♦ దేవదేవ 96
సీ. గొడ్డుమాంసముదిను ♦ నెడ్డివారందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
పందిమాంసముదిను ♦ పందలమందురు
మావంటివారెంతమందిలేరు?
మత్స్యమాంసాదుల ♦ భక్షింతుమేమన్న
మావంటివారెంత ♦ మందిలేరు?
తాగుబోతులమని ♦ తలలూచిరోతురు
మావంటివారెంత ♦ మందిలేరు?
పరిశుభ్రతయు లేని ♦ పశువులమందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
నీతినియమములేని ♦ నీచులమందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
జారచోరులమని ♦ దూరుచునుందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
దానిపల్లిరతము ♦ పాలేర్లమందురు



మావంటివారెంత ♦ మందిలేరు?
మాటాడుపొందిక ♦ మాకులేదందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
కోడిపందెముజూడ ♦ మాదువారందురు
మావంటివారెంత ♦ మందిలేరు?
ఎందరీయగ్రిజాతులం ♦ దిమిడియున్న
వ్రేలుమడచియు మములెక్క ♦ వేయుచుందురి
మాలడన్నంతమాత్రాన ♦ మండిపడుదు
రకట! పులినోరికండగా ♦ నైతిమార!
దీనపాలనసల్పుమా ♦ దేవదేవ 97
సీ. కాయకష్టముకూలి ♦ న్యాయానొసగిన
జాలునయ్యదిపది ♦ వేలుమాకు
నిశ్చింతతోదేవు ♦ నర్చించిముదమొంద
గుడికిబోనిచ్చిన ♦ కోటిమాకు
క్షుధదీర్చుకొనపాట ♦ లొచ్చుటమంచిదిజాలు.
జాలునయ్యదిపది ♦ వేలుమాకు
ఏనాదిదొరుకల ♦ హీనులస్వేచ్ఛతో
చదువుకోనిచ్చిన ♦ జాలుమాకు
నీరాటరేవుకు ♦ నిర్భీతితోవెళ్లి
జలముచేకొననివ్వ ♦ జాలుమాకు
దుస్తరరోగార్తి ♦ దుఃఖంబువారింప
సాయంబువైద్యంబు ♦ జాలుమాకు
తోడికులస్త్రీల ♦ తోపాటుమాస్త్రీల
నభిమానమునజూచు ♦ టంతెచాలు

ఎండబాతులుతిట్టి ♦ పదరికొట్టకయున్న
చాలునయ్యదిపది ♦ వేలుమాకు
మండు వేసవిదాహ ♦ మడిగినమాత్రాన
జలముపాత్రలో ♦ నీయజాలుమాకు
బల్లకట్లనుబావి ♦ బాటలన్నింటను
సాన్నిధ్యమొనగిన ♦ జాలుమాకు
గ్రంథాలయములందు ♦ గ్రామరచ్చలయందు
చనువుజూపించిన ♦ జాలుమాకు
పరమతంబుల జేరు ♦ పంచమాదుల నెట్లు
మన్నింతురోయట్లు ♦ మాకుజాలు
తోడినీచకులాల ♦ తోపాటుదయనెంచి
సానుభూతినిజూప జాలుమాకు
పశులపక్షులరీతి ♦ పందులరీతిని
జూడకుండిననంతె ♦ జాలుమాకు
విద్యశుచిమానవత్వంబు ♦ వేడ్కదలచి
గౌరవించుటభాగ్యంబు ♦ గాదెమాకు
పరగనధికులస్వామ్యము ♦ ల్బాంధవములు
భోజనాదికములుప్రీతి ♦ భోజనములు
నభిలషించుటలేదుమా ♦ యార్తినుడిపి
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ ౯౮
సీ. సర్వజనులు పర ♦ స్పరసహానానంద
సాగరంబున ♦ దోప్పదోగునట్లు
కులమతద్వేషాంధ ♦ కూపమ్ములింకించి
యనురాగసుధ ♦ నోలలాడునట్టు



శ్రీకరంబై సిరి ♦ కాకరంబై భువిన్
దీనసంఘములువ ♦ ర్ధిల్లునట్లు
బలవంతులెల్ల దు ♦ ర్బలులనుహింసించు
మాత్సర్యములురూపు ♦ మాయునట్లు
పటుదయాధర్మములునరు ♦ ల్బడయునట్లు
కుత్సితాత్ములు కుమతులు ♦ గూలునట్లు
పరమకరుణారసంబును ♦ బరపివేగ
దీనపాలనసల్పుమా ♦ దేవదేవ ౯౯
సీ. అణువున మొదలు బ్ర ♦ హ్మాండమంతయునిండి
యున్నట్టివిశ్వమ ♦ యుండవందురి
ఉంటివోలేక ♦ లేకుంటివో యున్నచో
ఓయునివలుకవే ♦ మోమహాత్మ
ఏడనున్నాడవో ♦ ఎటుజూచెదోమాదు
గాధనాలించుమ ♦ నాధనాధ
దిక్కులేనటువంటి ♦ దీనులకెల్లను
దేవుడేదిక్కని ♦ భావమందు
నెంచియునిన్ను ధ్యా ♦ నించుటయేమాకు
స్థిరమైనసకలార్థ ♦ సిద్ధియంచు
చంద్రునకునూలుపోగను ♦ చందమునను
మాలమాదిగగోలవు ♦ మాలపద్య
శతమునర్పింతు వందన ♦ శతముతోడ
దీనపాలనసల్పుమో ♦ దేవ దేవ 100

ఓం శాంతి:

ఈ గ్రంథము హరిజనులకున్ను గ్రంథాలయము కున్ను ఉచితముగా ఇవ్వబడును.

వలయువారు:—

పశ్చిమ గోదావరిజిల్లా—తణుకుతాలూకా

దువ్వపోష్టుకు నాపేర

పోష్టేజికొరకు ఒక అణాబిళ్లను పంపవలయును.